TS 24 0026809

నేటి ప్రభాతదర్శిని

మా వార్త రేపటి వెలుగుకు నిదర్శనం

ఎడిటర్ : కనుకుల అనంతరెడ్డి

జాతీయ తెలుగు దినపత్రిక

www.netiprabhatadarshini.in 94932 72754

తెలంగాణ - ఆంధ్రప్రదేశ్ | సంపుటి : 01 | సంచిక : 149 | శనివారం, జూన్ 20, 2026 | పేజీలు : 02 | వెల రూ. 1.00/-

విలేఖరులు కావలెను

అసలైన అక్షర జ్ఞానాన్ని తెలియజేస్తూ... విలువలతో కూడిన జీవన శైలిలో ప్రేరణ కలిగించే విషయాలపై అవగాహన కలిగిస్తూ.. ప్రజల సాధకబాధకాల్లో మమేకమై పరిష్కార మార్గాలపై ప్రేరణ కలిగించాలి అనుకుంటున్నారా..? బాధ్యతయుతమైన జర్నలిజంలో రాణించాలనుకుంటున్నారా..? అయితే రండి... అక్షరాన్ని అనుకున్న విధంగా రాద్దాం..

నేటి ప్రభాతదర్శిని దినపత్రికలో...

నియోజకవర్గ ఇంచార్జ్‌లు మండల రిపోర్టర్‌లు కావలెను..

సంప్ర : 94932 72754




# పాఠశాలల్లోనే దేశ భవిష్యత్

**నాణ్యమైన విద్యతో పాటు వసతి సౌకర్యాలు**

**తెలంగాణలో విద్యావిధానంలో విప్లవాత్మక మార్పులు**

**ప్రైవేటుకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి**

**విద్యార్థులకు యంగ్ ఇండియా స్కూల్ కిట్స్ అందచేత**

**విద్యామంత్రిగా తానే నిరంతర పర్యవేక్షణ**

**ఎల్బీ స్టేడియం కార్యక్రమంలో సిఎం రేవంత్ రెడ్డి**

**హైదరాబాద్,జూన్19(నేటి ప్రభాతదర్శిని) :**

దేశ బవిష్యత్ పాఠశాలల్లోనే ఉందని గ్రహించి, అందుకు అనుగుణంగా తెలంగాణ విద్యావిధానంలో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టామని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. కార్పోరేట్ స్కూళ్లకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలను తీర్చి దిద్దుతున్నామని అన్నారు. పేదలు ఆత్మన్యూన తకు లోనుకకాకుండా వారి పిల్లలకు కూడా ప్రైవేట్ తరహా విద్యను అందిస్తున్నామని అన్నారు. అందుకోసం విద్యార్థులు ఆత్మగౌరవంతో పాఠశాలకు వెళ్లేందుకు ఎడ్యుకేషన్ కిట్లను పంపిణీ చేస్తున్నామని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. విద్యపై నిరంతరం పర్యవేక్షిస్తూ ప్రణాళికాబద్ధంగా ముందుకెళ్తున్నామని చెప్పారు. అందుకోసం విద్యాశాఖను తానే స్వయంగా నిర్వహిస్తున్నానని చెప్పారు. నగరంలోని ఎల్బీ స్టేడియంలో యంగ్ ఇండియా ఎడ్యుకేషన్ కిట్ల పంపిణీని గవర్నర్ శివప్రతాప్ శుక్లాతో కలిసి సీఎం ప్రారంభించారు. గురుకుల పాఠశాల విద్యార్థులకు 22 వస్తువులతో కిట్లు అందించారు. వసతి గృహ విద్యార్థులకు 10, పాఠశాల విద్యార్థులకు 7 వస్తువులతో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన సభలో రేవంత్‌రెడ్డి మాట్లాడారు. తెలంగాణ భాషా ప్రయుక్తరాష్ట్రంగానో, పాలనా సౌలభ్యం కోసమో ఏర్పడింది కాదని ఈసందర్భంగా అన్నారు. 60 ఏళ్ల సుదీర్ఘ పోరాటం, విద్యార్థుల ఆత్మబలిదానాలతో ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటైంది. తెలంగాణ విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు, ఉపాధి కోసం ఎంతోమంది త్యాగాలు చేశారు. దేశ భవిష్యత్తు తరగతి గదుల్లో ఉంది.. వాటిని పునరుద్ధరించాలన్నదే తన సంకల్పమని అన్నారు. విద్యాశాఖను గతంలో విధ్వంసం చేశారు. గత పాలకుల అరాచకంతో రాష్ట్రానికి వందేళ్ల నష్టం జరిగింది. తెలంగాణ ఎడ్యుకేషన్ పాలసీ రూపొందించి ప్రక్షాళన చేపట్టాం అని వివరించారు. విధ్వంసమైన విద్యాశాఖను వికాసం వైపు నడిపించాలని ప్రభుత్వం నిర్ణయించింది. దీనికోసం బడ్జెట్‌లో 8.5 శాతం నిధులు కేటాయించాం. వెనుకబడిన తరగతుల విద్యార్థుల కోసం రూ.26,600 కోట్లు ఖర్చు చేస్తున్నాం. వీటిని భావితరాల భవిష్యత్తును నిర్ణయించే పెట్టుబడులుగా భావిస్తున్నాం. ఆరుట్లలోని తెలంగాణ పబ్లిక్ స్కూల్‌లో నో అడ్మిషన్ బోర్డు పెట్టారు. ప్రభుత్వ స్కూళ్లలో ఇలా బోర్డు పెట్టే పరిస్థితి వస్తుందని ఎవరూ ఊహించి ఉండరని అన్నారు. ఉద్యోగులకు జీతాల మాదిరిగానే ప్రతినెలా ఒకటో తేదీన విద్యార్థులకు కాస్మోటిక్ ఛార్జీలు చెల్లిస్తున్నామని రేవంత్‌రెడ్డి అన్నారు. గతంలో హాస్టల్ విద్యార్థులకు ఈ ఛార్జీలు పెంచలేదని, తాము అధికారంలోకి వచ్చాక పెంచామని అన్నారు. ఈ కార్యక్రమంలో గవర్నర్‌తో పాటు మంత్రులు, ఎంపిలు, ఎమ్మెల్యేలు పాల్గొన్నారు.

# రాబోవు పార్లమెంట్ ఎన్నికల్లో రాహుల్ గాంధీ దేశ ప్రధాని అవుతారు

**జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు నగేష్ రెడ్డి**

**జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో ఘనంగా రాహుల్ 56వ జన్మదిన వేడుకలు**

**నేటి ప్రభాత దర్శిని ప్రతినిధి నిజామాబాద్ జూన్ 20 :**

గురువారం రోజు జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకులు రాహుల్ గాంధీ 56వ పుట్టినరోజు సందర్భంగా జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నగేష్ రెడ్డి, డిసిసి కార్పొరేషన్ అధ్యక్షులు బొబ్బిలి రామకృష్ణ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నగేష్ రెడ్డి మాట్లాడుతూ 2004 సంవత్సరంలో రాహుల్ గాంధీ పార్లమెంట్ సభ్యునిగా గెలిచిన తర్వాత మన్మోహన్ సింగ్ ప్రధానిగా రాహుల్ గాంధీని క్యాబినెట్లోకి తీసుకుంటామని అడిగినప్పుడు రాహుల్ గాంధీ కాంగ్రెస్ పార్టీలో ఎంతోమంది సీనియర్లు ఉన్నారని వారికి అవకాశం ఇవ్వాలని రాహుల్ గాంధీ చెప్పారని అదేవిధంగా 2009 సంవత్సరంలో కూడా కాంగ్రెస్ పార్టీ అత్యధిక స్థానాలు గెలిచినప్పుడు మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ రాహుల్ గాంధీని ప్రధానిగా ఉండాలని కోరినప్పుడు రాహుల్ గాంధీ మన్మోహన్ సింగ్ తో మీ పాలన బాగుంది మీరే ప్రధానిగా కొనసాగాలని తిరిగి మన్మోహన్ సింగ్ ను ప్రధానిగా చేసి తాను ఎలాంటి పదవులు కూడా ఆశించకుండా ఒక సామాన్య కార్యకర్తగా కాంగ్రెస్ పార్టీ కోసం పనిచేసిన గొప్ప వ్యక్తి రాహుల్ గాంధీ అని 2014 తర్వాత దేశంలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత చేస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా మతవిద్వేషాలకు వ్యతిరేకంగా కన్యాకుమారి నుండి కాశ్మీర్ వరకు 4080 మీటర్లు భారత్ జోడోయాత్రను ఎండకు వానకు భయపడకుండా రాహుల్ గాంధీ పూర్తి చేశారని ఈ సందర్భంగా నగేష్ రెడ్డి తెలిపారు ఈ విధంగా భారత్ జూడో యాత్ర ద్వారా కాంగ్రెస్ పార్టీ 100 సీట్లు గెలవడం జరిగిందని నగేష్ రెడ్డి పేర్కొన్నారు, ఇటీవల తెలంగాణ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల డిసిసి అధ్యక్షులకు ఇచ్చిన శిక్షణ కార్యక్రమంలో రాహుల్ గాంధీ సుమారు నాలుగున్నర గంటల సమయము శిక్షణ కార్యక్రమం కోసం కేటాయించి ఒక సామాన్య కార్యకర్తగా కలిసి పని చేశారని ఈ యొక్క శిక్షణ కార్యక్రమంలో మాకు దిశా నిర్దేశం చేశారని ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి మీనాక్షి నటరాజన్ మా అందరికీ ఫ్లోర్ తుడిచే కార్యక్రమం ఇస్తే ఆ కార్యక్రమంలో కూడా రాహుల్ గాంధీ స్వయంగా పాల్గొన్నారు అని ఒక ప్రధానిగా కాబోయే వ్యక్తి అతి సామాన్యంగా ఉంటారని నగేష్ రెడ్డి అన్నారు అదేవిధంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్



రెడ్డి రాహుల్ గాంధీని మీరు ప్రధాని కావాలని ఒప్పుకోవాలని మీరు ఒప్పుకుంటే కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు మరింత ఉత్సాహంగా పనిచేస్తారని ఒప్పించడంతో రాహుల్ గాంధీ ఈ యొక్క కార్యకర్తల శిక్షణ శిబిరంలో తాను ప్రధాని అభ్యర్థిగా ఉంటానని ఒప్పుకోవడం జరిగిందని కావున, ఇదే ఉత్సాహంతో కాంగ్రెస్ పార్టీలోని ప్రతి ఒక్క కార్యకర్త మరియు నాయకులు రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో రాహుల్ గాంధీని ప్రధానమంత్రిగా చేసే విధంగా కంకణబద్ధులై నిరంతరం పని చేయాలని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నగేష్ రెడ్డి మీడియాతో అన్నారు ఇంకా ఈ సందర్భంగా రాహుల్ గాంధీ కి 56వ జన్మదిన శు భాకాంక్షలు తెలియజేస్తూ రాహుల్ గాంధీ ఇటువంటి పుట్టిన రోజులు మరిన్ని జరుపుకోవాలని ఆ దేవుడు ఆయనకు ఆయురారోగ్యాలు ప్రసాదించాలని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నగేష్ రెడ్డి ఆకాంక్షించారు.

# హైదరాబాద్‌లో జనసేన పార్టీ కార్యాలయం

**మణికొండ మల్కం చెరువు సమీపంలో కొత్త ఆఫీస్**

**జెండా ఎగురేసి ప్రారంభించిన జనసేనాని పవన్ కళ్యాణ్**

**హైదరాబాద్,జూన్19(నేటి ప్రభాతదర్శిని) :**

హైదరాబాద్‌లో జనసేన పార్టీ కార్యాలయం ప్రారంభం అయ్యింది. పార్టీ అధినేత, ఎపి డిప్యూటి సిఎం÷- పవన్ కళ్యాణ్ కార్యాలయాన్ని ప్రారంభించారు. హైదరాబాద్‌లోని మణికొండ మల్కం చెరువు సమీపంలో నూతనంగా నిర్మించిన జనసేన తెలంగాణ రాష్ట్ర కార్యాలయం శుక్రవారం ప్రత్యేక పూజా కార్యక్రమాలతో అధికారికంగా ప్రారంభమైంది. జనసేన పార్టీ తెలంగాణ రాష్ట్ర కార్యాలయ ప్రారంభోత్సవం సందర్భంగా పార్టీ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ జనసేన జెండాను ఆవిష్కరించి కార్యాలయంలోకి అడుగుపెట్టారు. ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం తెలంగాణ తల్లి చిత్రపటానికి నమస్కరించి, రాష్ట్ర నాయకులతో ముచ్చటించారు. రాబోయే గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (ఉఊఓఅ) ఎన్నికల్లో జనసేన పార్టీ బరిలోకి దిగుతుందని పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ఇప్పటికే స్పష్టం చేశారు. ఒంటరిగానైనా సరే జీహెచ్‌ఎంసీ ఎన్నికల్లో పోటీ చేస్తామని, క్షేత్రస్థాయిలో పార్టీకి బలం పెంచేందుకు త్వరలోనే తానే స్వయంగా తెలంగాణవ్యాప్తంగా పర్యటిస్తానని ఆయన ప్రకటించారు. ఈ క్రమంలోనే గ్రేటర్ ఎన్నికలను ఒక సవాల్‌గా తీసుకుని క్యాడర్‌ను సమాయత్తం చేసేందుకు ఈ నూతన కేంద్రాన్ని ఏర్పాటు చేశారు.



ఆంధ్రప్రదేశ్ కూటమి ప్రభుత్వంలో కీలక భాగస్వామిగా మారిన జనసేన పార్టీ.. తెలంగాణపై తన రాజకీయ దృష్టిని కేంద్రీకరించింది. హైదరాబాద్‌లో ఇప్పటికే జనసేన పార్టీకి కార్యాలయం ఉన్నప్పటికీ.. తెలంగాణలో పార్టీ ఉనికిని మరింత బలంగా చాటేందుకు ఈ కొత్త ఆఫీస్‌ను అందుబాటులోకి తెచ్చారు. ఇటీవలి కాలంలో పవన్ కళ్యాణ్ హైదరాబాద్‌లో ప్రెస్‌మీట్ పెట్టడం, ఢిల్లీ వేదికగా జరిగిన 'సేన ప్రస్థానం' కార్యక్రమంలో తెలంగాణ రాజకీయాల గురించి ప్రస్తావించడం,ఆంధ్రప్రదేశ్‌లో సాధించిన విజయ ఉత్సాహంతో తెలంగాణలోనూ జనసేనను ఒక బలమైన ప్రత్యామ్నాయ శక్తిగా నిలబెట్టాలని పవన్ భావిస్తున్నారు. ఈ నూతన కార్యాలయం ప్రారంభోత్సవంతో తెలంగాణ రాజకీయాల్లో జనసేన తన తదుపరి పొలిటికల్ రోడ్ మ్యాప్‌ను ఎలా సిద్ధం చేసుకోబోతోందనేది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది.

# సెర్ప్, ఎంజీఎన్‌ఆర్‌ఈజీఎస్ సిబ్బందికి ఉచిత ఆరోగ్య శిబిరం

**సిబ్బంది ఆరోగ్య సంరక్షణకు ప్రత్యేక చర్యలు**

**155 మంది సిబ్బందికి వైద్య పరీక్షలు**

**యశోద, మ్యాక్స్ విజన్ వైద్యుల సేవలు**

**జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**

**నేటి ప్రభాతదర్శిని జనగామ జూన్ 19 :**

తెలంగాణ గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ (ాజు-ౖా) ముఖ్య కార్యనిర్వహణ అధికారి డి. దివ్య ఆదేశాల మేరకు, రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో సెర్ప్, ఎంజీఎన్‌ఆర్‌ఈజీఎస్ (ా=ఙూ) సిబ్బందికి ఉచిత ఆరోగ్య శిబిరాలను నిర్వహిస్తున్నారు. ఈ నేపథ్యంలో శుక్రవారం, జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని మెయిన్ కాన్ఫరెన్స్ హాల్లో ఉచిత ఆరోగ్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరాన్ని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ముఖ్య అతిథిగా హాజరై, ప్రారంభించారు. ఈ శిబిరంలో పాల్గొన్న సిబ్బందికి రక్తపోటు (ధ్రీూ), షుగర్, ఈసీజీ (జుజ+), సీబీపీ (జధ్రీూ), లిపిడ్ ప్రొఫైల్, కొలెస్ట్రాల్, క్యాల్షియం, తదితర వైద్య పరీక్షలు నిర్వహించారు. అలాగే దృష్టి లోపం ఉన్నవారికి నేత్ర వైద్య పరీక్షలు, మహిళలకు ప్రత్యేక వైద్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి వైద్యుల సూచనల మేరకు మందులు అందజేశారు. ఎరికాన్ టీపీఏ హెల్త్ ఇన్సూరెన్స్ అనుసంధానంతో యశోద హాస్పిటల్స్, మ్యాక్స్ విజన్, పాత్‌కైండ్ ల్యాబ్స్ ఆధ్వర్యంలో నిపుణులైన వైద్యులు పరీక్షలు నిర్వహించారు. ప్రతి ఒక్కరి ఆరోగ్య పరిస్థితిని పరిశీలించి అవసరమైన వైద్య సలహాలు అందించారు. ఈ





ఉచిత ఆరోగ్య శిబిరంలో మొత్తం 155 మంది సిబ్బంది పాల్గొని వైద్య సేవలను వినియోగించుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి ఆర్. భాస్కర్, అదనపు జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి మహమ్మద్ నూరుద్దీన్, డీపీఎంలు, ఏపీఎంలు, సీసీలు, జిల్లా సమాఖ్య ప్రతినిధులు, మండల సమాఖ్య సిబ్బంది, సెర్ప్, ఎంజీఎన్‌ఆర్‌ఈజీఎస్, జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# రాహుల్ గాంధీ జన్మదినం సందర్భంగా తాడ్కోల్‌లో విద్యార్థులకు నోట్‌బుక్స్ పంపిణీ




**నేటి ప్రభాత దర్శిని బాన్సువాడ, ప్రతినిధి.**

లోక్‌సభ ప్రతిపక్ష నాయకులు రాహుల్ గాంధీ జన్మదినాన్ని పురస్కరించుకొని జిల్లా యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో బాన్సువాడ మండలం తాడ్కోల్ గ్రామంలో సేవా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక పాఠశాల విద్యార్థులకు నోట్‌బుక్స్ పంపిణీ చేశారు. జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ, "రాహుల్ గాంధీ ఆశయాలు, సేవా దృక్పథం యువతందరికీ ఆదర్శం. విద్యాభివృద్ధి ద్వారానే సమాజంలో నిజమైన ప్రగతి సాధ్యమవుతుంది" అని పేర్కొన్నారు. విద్యార్థులను చదువు వైపు ప్రోత్సహించే ఉద్దేశంతోనే ఈ నోట్‌బుక్స్ పంపిణీ చేశామన్నారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో చదువుపై ఆసక్తి పెరగడంతో పాటు సామాజిక బాధ్యత కూడా పెరుగుతుందని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో తాడ్కోల్ గ్రామ సర్పంచ్ రమేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ జెడ్పీటిసి గోపాల్ రెడ్డి, సంతోష్ రెడ్డి, హన్మాండ్లు, జనార్ధన్, సాయిలు, సతీష తదితరులు పాల్గొన్నారు. జిల్లా యువజన కాంగ్రెస్ కార్యకర్తలు కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. రాహుల్ గాంధీ జన్మదినాన్ని కేకులు కోసి కాకుండా సేవా కార్యక్రమాల ద్వారా జరుపుకోవడం ఎంతో ఆనందదాయకమని పాఠశాల ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు. ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో స్ఫూర్తిని నింపుతాయని కొనియాడారు.

# ముత్యాల పోచమ్మ, భూలక్ష్మమ్మ బోనాల వేడుకలు కన్నుల పండువగా



**నేటి ప్రభాత దర్శిని బాన్సువాడ ప్రతినిధి**

మున్నూరుకాపు కులస్తుల ఆధ్వర్యంలో కొనాపూర్ గ్రామంలో ముత్యాల పోచమ్మ, భూలక్ష్మమ్మ అమ్మవార్ల బోనాల పండుగను అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. శుక్ర వారం ఉదయం నుంచే మహిళలు పసుపు, కుంకుమ, పూలుతో బోనాలను అలంకరించుకుని బోనాల ను ఎత్తుకుని కుల పెద్దల ఇంటి నుంచి డప్పు వాయిద్యాల చప్పుళ్లతో మధ్య గ్రామ ప్రధాన వీధుల గుండా అమ్మవార్ల ఆలయానికి చేరుకున్నారు. మేళతాళాల నడుమ ఊరేగింపుగా వెళ్లి అమ్మవార్లకు బోనాలు సమర్పించారు. గ్రామంలోని ప్రజలు సుఖశాంతులతో ఉండాలని, పాడిపంటలు బాగా పండాలని శాంతి సుభిక్షం కోసం ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు అమ్మవార్లకు పొంగళి నైవేద్యం పెట్టి మొక్కులు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో మున్నూరుకాపు కుల సంఘం అధ్యక్షులు కొండమీది ప్రసాద్, పరమేష్, రమేష్, సాయిలు, రాజన్న, గంగాధర్, వేంకటి, నరేష్, గంగారాం, సంతోష్ నారాయణ,రాములు,శివకుమార్,సాయిలు,మెరుగు. వెంకటి తదితరులు పాల్గొన్నారు. అమ్మవార్ల ఆశీస్సులతో గ్రామంలోని ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని వారు ఆకాంక్షించారు.

# ఇందిరమ్మ ఇళ్ల పనులు వేగవంతం చేయాలి : కలెక్టర్ చిత్రా మిశ్రా

**నేటి ప్రభాతదర్శిని జూన్ 19 :**



లబ్ధిదారులకు అవగాహన కల్పిస్తూ ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులు వేగవంతం చేయాలని కలెక్టర్ చిత్రా మిశ్రా .. గృహ నిర్మాణ శాఖ అధికారులను ఆదేశించారు. శుక్రవారం జిల్లా కేంద్రంలో 25వ డివిజన్ పరిధి సుభాష్ నగర్ ఏరియా బుట్టి రాజారాం కాలనీలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను కలెక్టర్.. డిఆర్ఓ స్వామి, గృహ నిర్మాణ శాఖ అధికారులతో కలిసి పరిశీలించారు. ఇల్లు మంజూరై పనులు ప్రారంభించని లబ్ధిదారులకు అవగాహన కల్పించి ఇళ్ల నిర్మాణం ప్రారంభించేలా చూడాలన్నారు. జిల్లాలో బిల్లులు జమ కాని లబ్ధిదారుల వివరాలతో నివేదిక అందించాలని అధికారులను ఆదేశించారు. ఎప్పటికప్పుడు క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ ఇళ్ల నిర్మాణం పరిశీలించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ స్వామి, గృహ నిర్మాణ శాఖ అధికారులు డీఈ వెంకటరమణ, ఏఈలు ఊర్మిళ, వర్షిని తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రిలో ల్యాబ్ సిబ్బంది అలసత్వం

## ప్రైవేటు ల్యాబ్లను ఆశ్రయిస్తున్న రోగులు

**నేటి ప్రభాతదర్శిని బాన్సువాడ ప్రతినిధి.**

బాన్సువాడ పట్టణంలో గల ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి వచ్చే రోగుల విషయంలో సంబంధిత వైద్య సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. రోగులకు వైద్య పరీక్షల నిమిత్తం సకాలంలో అందించాల్సిన ల్యాబ్ రిపోర్టులు ఆలస్యంగా ఇవ్వడంతో రోగులకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని పలువురు వాపోతున్నారు. రిపోర్టులు సమయానికి అందకపోవడంతో రోగులు తప్పనిసరి పరిస్థితుల్లో పట్టణంలోని ప్రైవేట్ ల్యాబ్‌లను ఆశ్రయించాల్సి వస్తోందని, మరికొన్ని పరీక్షలు చేయడానికి ఇక్కడ యంత్ర పరికరాలు లేవని రోగులకు చెప్పడంతో తప్పనీ పరిస్థితుల్లో ప్రైవేటు ల్యాబ్ లను ఆశ్రయించాల్సి వస్తుందన్నారు. దీంతో అదనపు ఆర్థిక భారం పడటమే కాకుండా, ప్రభుత్వ ఆసుపత్రుల ద్వారా మెరుగైన వైద్య సేవలు అందించాలనే ప్రభుత్వ లక్ష్యం దెబ్బతింటుందని పలువురు అభిప్రాయపడుతున్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో ల్యాబ్ సేవలు, రిపోర్టుల జారీ ప్రక్రియపై ఉన్నతాధికారులు దృష్టి సారించి, బాధ్యులపై తగిన చర్యలు తీసుకోవాలని రోగులు, ప్రజా ప్రతినిధులు కోరుతున్నారు. రోగులకు సకాలంలో వైద్య సేవలు రిపోర్టులు అందేలా చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.



# తెలంగాణలో విశ్వవిద్యాలయాల పరిస్థితి దారుణం





## మాజీ కేంద్రమంత్రి, మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ

**నేటి ప్రభాత దర్శిని ప్రతినిధి నిజామాబాద్ జూన్ 20:**

తెలంగాణలో విశ్వవిద్యాలయాల పరిస్థితి దారుణంగా మారిందని ఇట్టి విషయంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దృష్టి సారించాల్సిన అవసరం ఎంతైనా ఉందని మాజీ కేంద్రమంత్రి మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ తెలిపారు, గురువారం రోజు బండారు దత్తాత్రేయ నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ నివాసానికి విచ్చేశారు ఈ సందర్భంగా మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ మాట్లాడుతూ తెలంగాణలో ఉన్నటువంటి 19 విశ్వవిద్యాలయంలో ప్రొఫెసర్ల పోస్టులు భారీగా ఖాళీగా ఉన్నాయని అలాగే తెలంగాణలోని పలు విశ్వవిద్యాలయాలకు తగిన నిధులు అందకపోవడం వల్ల తెలంగాణలో పరిశోధన ప్రయోగశాలలు గ్రంథాలయాలు ఇతర మౌలిక సదుపాయాలు అత్యంత దారుణంగా ఉన్నాయని ఈ సందర్భంగా బండారు దత్తాత్రేయ పేర్కొన్నారు, ఇంకా ఈ సందర్భంగా బండారు దత్తాత్రేయ మీడియాతో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్లో విద్యకు నిధులు కూడా అంతంత మాత్రమే కేటాయించడం దారుణమని అన్నారు 2026 2027 బడ్జెట్లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వము విద్యారంగానికి కేవలం 8.2 శాతం మాత్రమే నిధులు కేటాయించడం సరికాదు అని అన్నారు అదేవిధంగా తెలంగాణ ఎడ్యుకేషన్ కమిషన్ సిఫారసు ప్రకారం రాష్ట్ర బడ్జెట్లో కనీసము 18% విద్యకు నిధులు కేటాయించాలని సూచించిందని ఈ సందర్భంగా బండారు దత్తాత్రేయ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి గుర్తు చేశారు. కాగా జిల్లాలోని నిజాంసాగర్ ప్రాజెక్టు ఉత్తర తెలంగాణకు జీవనాడి అని మాజీ గవర్నర్ దత్తాత్రేయ తెలిపారు ఈ ప్రాజెక్టు ద్వారా గతంలో 2.75 లక్షల ఎకరాల ఆయకట్టు స్థిరీకరించబడిందని, ప్రాజెక్టు ప్రభావము ఆయకట్టు మార్పులు ఇతర కారణాలవల్ల ప్రస్తుతము నిజాంసాగర్ ప్రాజెక్టు ఆయకట్టు. 2. 35 లక్షల ఎకరాలకు తగ్గిందని బండారు దత్తాత్రేయ పేర్కొన్నారు అదేవిధంగా, ప్రధానంగా పూడిక తొలగింపు కాలువల ఆధునీకరణ నీటి నిల్వ సామర్థ్యం పెంపు వంటి అంశాలపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టాలని దత్తాత్రేయ తెలిపారు, అదేవిధంగా, మోర్తాడ్ బాల్కొండ ఆర్మూర్ తదితర ప్రాంతాల రైతులు ఇప్పటికీ సాగునీటి సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారని పెద్దవాగు వంటి ప్రాజెక్టులను పూర్తిస్థాయిలో నిర్మించి జిల్లాలోని ప్రతి ఎకరాకు నీరు అందేలా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని దత్తాత్రేయ తెలిపారు, అదేవిధంగా తెలంగాణ రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం గత ఎన్నికల ముందు, నిజామాబాద్ జిల్లాలోని బోధన్ మండలంలో ఉన్నటువంటి నిజాం షుగర్ ఫ్యాక్టరీ పునరుద్ధరణ పై అనేక హామీలు ఇచ్చిందన్నారు కానీ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో వచ్చి రెండున్నర సంవత్సరాలు గడిచిన గాని ఇంకనూ నిజాం షుగర్ ఫ్యాక్టరీ పై ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం సిగ్గుచేటు అని దత్తాత్రేయ రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఈ సందర్భంగా మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ గురువారం నిజాంబాద్ నగరంలో ఉన్నటువంటి పసుపు రైతులతో ప్రత్యేకంగా సమావేశమయ్యారు, ఈ సందర్భంగా బండారు దత్తాత్రేయ మాట్లాడుతూ భారత ప్రధాని నరేంద్ర మోడీ నేతృత్వంలో జిల్లాలో జాతీయ పసుపు బోర్డు ఏర్పాటు చేయడం చారిత్రాత్మక నిర్ణయం అని అన్నారు, ఈ యొక్క పసుపు బోర్డు ద్వారా పసుపు ఉత్పత్తులకు అంతర్జాతీయ మార్కెట్లో గుర్తింపు లభించిందని మరియు దీనివల్ల ప్రధానంగా ఎగుమతులు పెరగడం విలువ ఆధారిత ఉత్పత్తులకు ప్రోత్సహిం లభించడం జరిగిందని అదేవిధంగా, రైతులకు మెరుగైన ఆదాయం అందడం వంటి ప్రయోజనాలు ఈ యొక్క పసుపు బోర్డు వల్ల కలుగుతున్నాయని దత్తాత్రేయ మీడియాకు తెలిపారు. ఇంకా ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో దత్తాత్రేయ మాట్లాడుతూ పార్టీ కోసం బూత్ స్థాయి కార్యకర్తల అబఅఙ జిల్లాస్థాయి నాయకుల వరకు అందరూ పార్టీ గెలుపు కోసం కష్టపడాలని పదవులు ఉన్నా లేకున్నా పార్టీ కోసం పనిచేయాలని దత్తాత్రేయ బిజెపి నాయకులకు సూచించారు అదేవిధంగా త్వరలో మహిళా బిల్లు డీలిమిటేషన్ బిల్లు కూడా కచ్చితంగా అమలవుతుందని దత్తాత్రేయ పేర్కొన్నారు. ఇంకా ఈ సందర్భంగా జరిగిన పార్టీ నాయకులు కార్యకర్తల సమావేశంలో నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ గుప్త, జాతీయ పసుపు బోర్డు చైర్మన్ పల్లె గంగారెడ్డి బిజెపి రాష్ట్ర కార్యదర్శి స్రవంతి రెడ్డి, బిజెపి సీనియర్ నాయకులు భూపతిరెడ్డి ప్రముఖ న్యాయవాది టక్కర్ హనుమంత్ రెడ్డి, బిజెపి ఫ్లోర్ లీడర్ ప్రమోద్, నిజామాబాద్ నగర మాజీ మున్సిపల్ చైర్మన్ ముక్కా దేవేందర్ గుప్తా, బిజెపి నాయకులు కార్యకర్తలు తదితరులు ఈ నీ యొక్క సమావేశంలో పాల్గొన్నారు

# పానీ పూరి విక్రయ దుకాణాల్లో తనిఖీలు

## సిరిసిల్ల, వేములవాడలో నిర్వాహకులకు అవగాహన

**నేటి ప్రభాతదర్శిని రాజన్న సిరిసిల్ల, జూన్ -19**

ప్రభుత్వ ఆదేశాల మేరకు, సిరిసిల్ల, వేములవాడ పట్టణాల్లో ఆర్డీవోలు, మున్సిపల్ కమిషనర్లు, వైద్య శాఖ అధికారులు, ఆహార భద్రతా అధికారి సంయుక్తంగా శుక్రవారం పానీపూరి విక్రయ దుకాణాల్లో తనిఖీలు చేశారు. ఈ తనిఖీల సమయంలో, అపరిశుభ్రమైన పరిస్థితుల్లో తయారు చేసిన పూరీలు, పప్పు, నీరు అధికారులు గుర్తించారు. అపరిశుభ్రంగా ఉన్న వాటిని వెంటనే సిబ్బందితో తొలగింపజేశారు. ఆహార పదార్థాల తయారీ లో పాటించాల్సిన జాగ్రత్తలు, నియమాలను నియమాలపై అవగాహన కల్పించారు. పని సమయంలో తప్పనిసరిగా



ఆప్రాన్లు, హెయిర్ క్యాప్స్ ధరించాలని వారికి ఆదేశాలు జారీ చేశారు. అలాగే, పానీ నమూనాలను కూడా సేకరించారు. తనిఖీలో వేములవాడ ఆర్డీఓ కే ఎస్ బీ కుమారి, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ నిఖితారెడ్డి, మున్సిపల్ కమిషనర్లు ఖాదర్ పాషా, లోకేష్, డిప్యూటీ డీ ఎంహెచ్ఓ ఏంజెలా ఆల్ఫ్రెడ్, ఫుడ్ ఇన్స్పెక్టర్ అనూష తదితరులు ఉన్నారు.



